నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం, తెలంగాణ
21 మార్చి 2026

## ఉగాది వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు





**నల్లబెల్లి,మార్చి 20 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పర్వదినాన్ని,పురస్కరించుకుని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండలోని ఆయన స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. నల్లబెల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సమూహంగా హాజరై, శాలువ కప్పి, పూల బొకే అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు పరస్పరం ఆప్యాయంగా మాట్లాడుకుంటూ పండుగ ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఉగాది పండుగ తెలుగు ప్రజల ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, సీనియర్ నాయకుడు పోరిక గోవింద్ నాయక్ ముఖ్యంగా పాల్గొన్నారు. సర్పంచులు అర్రెం సాంబయ్య, కేలోతు రాజకుమార్, బాదావత్ మంగీలాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు నడిగొట్టు వెంకన్న, అజ్మీర బాసు, మాజీ సర్పంచులు లావుడియా తిరుపతి, గూబ రాజు, మాజీ ఎంపీటీసీ పాడియా బద్రు, పార్టీ నాయకులు అజ్మీర చందర్, భూక్య యాకూబ్, ఉడుత శ్రీకాంత్, సంఘ అనిల్ తదితరులు పాల్గొని ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం నాయకులు పరస్పరం అభినందనలు తెలియజేసుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## మల్లారం అంగన్వాడీ కేంద్రంలో యూనిఫామ్ పంపిణీ



**మల్హర్, మార్చి 20 (నినాదం):** మల్లారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల్లో ఈరోజు చిన్నారులకు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ రాజయ్య చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పురుషోత్తం రావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం తిరుపతి, అంగన్వాడి టీచర్ కోరుకొంటి రుద్రమదేవి, ఆయాలు, గ్రామ పెద్దలు కోట లింగయ్య, యూత్ అధ్యక్షుడు రవి సాగర్, సంపత్, నరసింహ, పిల్లల తల్లిదండ్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య మాట్లాడుతూ చిన్నారులు విద్యాభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమం సంతోషకర వాతావరణంలో జరిగింది.

## మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జికి శుభాకాంక్షల వెల్లువ



**జవహర్‌నగర్, మార్చి 20 (నినాదం):** మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య శుక్రవారం మహేందర్ రెడ్డి నివాసంలో మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ యువనేత మార్గదర్శి బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి మహేందర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరుకున్నట్టు తెలిపారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తున్న మహేందర్ రెడ్డి సేవలు పార్టీకి ఎంతో ఉపయోగకరమని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో మహేందర్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ విజయ దుందుబి మోగిస్తుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లపు రవి, కేతమ్మ, ప్రసాద్, సుధాకర్ చారి, ఆలూరి రాజశేఖర్, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో 16 మందికి గాయాలు..



**దుబ్బాక మార్చి 20 (నినాదం) :** దుబ్బాక మున్సిపల్ పరిధిలో వీధి బుక్కుల దాడిలో 16 మందికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. విచ్చలవిడిగా విహారం చేస్తూ చిన్నపిల్లలపై, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. కానీ మున్సిపల్ అధికారులు ముద్దు నిద్ర వస్తున్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామంటున్న మున్సిపల్ అధికారులు పేదల ప్రాణాలు పోయేదాకా పట్టించుకోవడం లేదు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 16 మందిపై వీధి కుక్కలు దాడి చేయడంతో అనారోగ్యానికి బాధితులు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు, ఇటీవల ఏర్పడిన పాలకవర్గం పట్టించుకుని వీధి కుక్కల బారిన పడకుండా ప్రజలను, చిన్నారులను కాపాడాలని పలువురు కోరుతున్నారు. అధికారమే లక్ష్యంగా పనిచేస్తే సరైంది కాదని అంటున్నారు.


## పద్మశాలి అవార్డు గ్రహీతగా 'గాజుల'




**దుబ్బాక, మార్చి20:(నినాదం):** పద్మశాలి కులానికి చెందిన మాజీ అధ్యక్షుడు గాజుల తిరుపతికి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ టెక్స్టైల్స్, లైఫ్ స్టైల్స్ ఇన్ఫోసిస్ సభ్యుడిగా దుబ్బాక పట్టణానికి చెందిన గాజుల తిరుపతిని నియమించారు. నేడు హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా గాజుల తిరుపతి మాట్లాడుతూ... పేద చేనేత కార్మికుల కోసం అనేకంగా కష్టపడి పని చేసినట్లు, కష్టానికి ఫలితంగా ఉగాది పురస్కారాల్లో భాగంగా తనకు అవార్డులు ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ కృషి మొత్తం దుబ్బాక చేనేత పద్మశాలి కార్మికులదేనని ఆయన అన్నారు. చేనేత కార్మికుల కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. అవార్డులు ముఖ్యం కాదు నేత కార్మికులు అనుభవిస్తున్న కష్టసుఖాల్లో పాల్గొనడమే నా లక్ష్యమని అన్నారు. దుబ్బాక చేనేత కార్మికుల కృషితో అవార్డు పొందడం జరుగుతుందని, ఈ అవార్డు వాళ్ళకి అంకితం అని అన్నారు.

# నెల రోజుల భక్తి... ఏడాదంతా స్ఫూర్తి..

- నేడే ఈద్ ఉల్ ఫితర్
- తొంగిచూసిన షవ్వాల్ నెలవంక..





**జమ్మికుంట, మార్చి 21 (నినాదం) :** అత్యంత పవిత్రంగా కఠోర నియమ, నిష్టలతో కొనసాగించిన రంజాన్ నెలకు ముస్లింలు ఘనంగా వీడ్కోలు పలికారు. నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు (రోజా)లు కొనసాగించి ఇక సంతోషంగా ఈద్ ఉల్ ఫితర్ పండుగ సంబురాలు జరుపుకునేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం సాయంత్రం నెలవంక దర్శనం ఇవ్వడంతో ఉలేమాలు శనివారం ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు జరుపుకోవాలని ప్రకటించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఆకలి, దప్పికల నుంచి ఓర్పు,సహనం అనే సద్గుణాలను నేర్చుకున్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే తత్వాన్ని అలవర్చుకున్నారు. 30 రోజుల పాటు చేపట్టిన దీక్షలు, ప్రార్థనలతో పొందిన నైతిక విలువలను వచ్చే ఏడాదంతా స్ఫూర్తిగా కొనసాగించడానికి సంసిద్ధులయ్యారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ పండుగ శనివారం భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పండుగ ప్రాధాన్యం, నెల రోజులుగా చేపట్టిన ఉపవాస దీక్షలు (రోజా)లతో నేర్చుకున్న శిక్షణ ముస్లింలందరు పాటించాలని మతపెద్దలు, ఉలేమాలు చెబుతున్నారు. షవ్వాల్ మాసంలోని మొదటి రోజు కనిపించే నెలవంక తర్వాత ప్రత్యేక దువా చేసి ఈద్ ఉల్ ఫితర్ పండుగ జరుపుకుంటారు. ఈద్ ఉల్ ఫితర్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. ముస్లింలు పండుగ రోజు ఉదయాన్నే తలస్నానం చేసి, కొత్త దుస్తులు ధరించి ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు చెప్పుకుంటారు. ఈ నేపథ్యంలో ఈద్గాహ్ వద్ద భారీ ఎత్తున ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అనంతరం రంజాన్ పండుగ రోజున షీర్ ఖుర్మా చేసుకొని నోరు తీపి చేసుకుంటారు. ధనికులు, పేదలు అనే తారతమ్యం లేకుండా సమాజంలోని అందరూ ఒకే విధమైన దినచర్య పాటిస్తారు. ఈ పండుగ ఆరోగ్యకర పద్ధతులు, శాంతి, సౌభాగ్యాలను నెలకొల్పుతుందని నమ్మడు. పండుగ తర్వాత మరో ఆరు రోజుల పాటు షవ్వాల్ దీక్షలు పాటిస్తారు.

**ప్రత్యేక దువాలి**

ముస్లింలు పండుగకు ముందు రోజు రాత్రి షవ్వాల్ నెల నెలవంక కనిపించిన తర్వాత ప్రత్యేక దువా (ప్రార్థన) చేస్తారు. అప్పటితో ఉపవాస దీక్షలు ముగుస్తాయి. ఈద్ ఉల్ ఫితర్ రోజు సూర్యోదయానికి ముందు నిద్రలేస్తారు. ఉదయం ఫజర్ నమాజ్ చేస్తారు. అందరూ సంప్రదాయ స్నానాలు (గుసుల్) చేస్తారు. అనంతరం కొత్త బట్టలు ధరిస్తారు. చాలా మంది లాల్చీ, పైజామా ధరిస్తారు. ఈద్ (పండుగ) రోజు ఉపవాసం ఉండకూడదని ఖురాన్ చెబుతోంది. ఈద్ ఉల్ ఫితర్ నమాజు కంటే ముందు 'జకాత్' చెల్లిస్తారు. ఇస్లాం ఐదు మూల స్తంభాల్లో జకాత్ నాలుగోది. పండుగ రోజున నమాజ్ కు ముందు పేదలకిచ్చే దానమే ఫిత్రా. అందుకే ఈ పండుగకు ఈద్ ఉల్ ఫితర్ అని పేరు వచ్చింది.

**రంజాన్ స్పెషల్ 'షీర్ ఖుర్మా'**

రంజాన్ పండుగ రోజు అందరి దృష్టి షీరఖుర్మా' పైనే ఉంటుంది. పండుగ రోజు నమాజ్ ముగిశాక మిత్రులు, బంధువులు, ఆత్మీయులతో పంచుకునేందుకు వారందరిని ఇండ్లకు ఆహ్వానిస్తారు. వారికి షీర్ ఖుర్మాతో విడదీయరాని అనుబంధం ఉంది. ఉపవాసాలు, ఐదుపూటల నమాజ్, చివరి పది రోజుల్లో ఎతెఖాఫ్, షబే ఖదర్, జాగరణ రాత్రులతో నెల రోజుల పాటు ముస్లింలు ఆధ్యాత్మిక చింతనతో గడుపుతారు. చివరి రోజు ఉపవాస దీక్ష ముగిసిన తర్వాత ముస్లింలు సోదరభావంతో హిందువులకూ 'షీర్ ఖుర్మా' అందిస్తారు.

**దానధర్మాలకు ప్రతీక..**

రంజాన్ మాసం అత్యంత నియమ, నిష్టలతో పవిత్ర రంజాన్ మాసపు ఉపవాస దీక్షలు చేపట్టి షవ్వాల్ నెలవంక చూసిన తర్వాత ఈద్ ఉల్ ఫితర్ పండుగ జరుపుకుంటాం. పేదల ఆకలి బాధలు తెలుసుకొని ఈద్ నమాజ్ కు ముందే ప్రతి ఒక్కరు విధిగా ఫిత్రా, జకాత్ చెల్లించాలి. ఇదే పవిత్ర రంజాన్ మాసం ఆశయం. ప్రేమ, కరుణ, సోదరభావం, పరమత సహనం ఇస్లాం ప్రధాన ఉద్దేశం. రంజాన్ మాసమంతా అనుక్షణం సర్వ మానవాళి సుఖ సంతోషాల కోసమే ప్రార్థిస్తాం. ఇస్లాం మూల సిద్ధాంతాలు కలిమా, నమాజ్, రోజా, జకాత్, హజ్ ఐదు అంశాలపై ఉన్నాయి. ఈ నెలలో దైవ ప్రార్థన, బీదలకు తనవంతు సాయం, ప్రేమాభిమానాలతో గడిపిన జీవన విధానం మిగిలిన 11 నెలలు పాటు ఆచరించాలని పవిత్ర ఖురాన్ లో అల్లాహ్ నిర్దేశించారు. అల్లాహ్ సన్మార్గంలో ముస్లింలందరు నడవాలి.

**దివి నుంచి భువికి ఖురాన్**

ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్. ఖురాన్ గ్రంథం దివి నుంచి భూమికి ఈ మాసంలోనే వచ్చింది. ఈ నెలలో ఉపవాస దీక్షతో శరీరాన్ని శుద్ధి చేసుకోవడం ద్వారా ఆత్మ ప్రక్షాళన అవుతుంది. దీంతో మోహం, మదం, కోపతాపాలు అదుపులో ఉంటాయి. రంజాన్ మాసంలో ముస్లింలు అందరూ ఉపవాస దీక్షలు ఆచరించడం తప్పనిసరి. ఖురాన్లో సూచించినట్లుగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు 30 రోజుల పాటు పాటించే దీక్షల్లో చుక్క నీరు కూడా సేవించరు. ఇలా 30 రోజుల పాటు కఠోర నియమాలతో ఉపవాస దీక్ష చేస్తారు. ఉపవాస దీక్షలతో మనో నిగ్రహం కలుగుతుంది. ఆకలి విలువ తెలుస్తుంది. కోరికలు దహించుకుపోతాయి. ప్రేమ, అభిమానం, క్రమశిక్షణ, కర్తవ్యం తదితర గుణాలు దరి చేరతాయి. ఎన్నో ప్రత్యేకతలతో సాగే రంజాన్ మాసం ఈద్ ఉల్ ఫితర్ వేడుకలతో ముగుస్తుంది.

# ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

- 24న కలెక్టరేట్ ఎదుట ధర్నా
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**జమ్మికుంట, మార్చి 21 (నినాదం):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చి దేశ సంపదను కార్పొరేట్లకు, బహుళ జాతి సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ఆరోపించారు. శుక్రవారం రోజున జమ్మికుంట పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం కామ్రేడ్ డి సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విత్తన, విద్యుత్ చట్టాలు తెచ్చిందని, బహుళ జాతి సంస్థల ఉపయోగపడే విధంగా చట్టం రూపొందించారన్నారు. రైతాంగాన్ని భూమి నుండి వేరు చేసే కుయుక్తులు పన్నుతుందన్నారు. స్వాతంత్రానికి పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని ఇది కార్మిక వర్గాన్ని మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలే అన్నారు. మహత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబిజి రాంజీ చట్టాన్ని తెచ్చారని ఇది ముమ్మాటికి వ్యవసాయ కూలీల కడుపు కొట్టి చట్టమన్నారు. యధావిధిగా పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ దేశభక్తి పేరుతో కులాల మధ్య,మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని హామీలు కొన్ని నెరవేర్చినప్పటికీ మిగతావి నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. మహిళలకు నెలకు 2,500, నిరుద్యోగ భృతి, అన్ని పంటలకు బోనస్ బోగస్కానే ఉందన్నారు. కష్టజీవులు,కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఈనెల 24న జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎక్కడికి ఆక్కడ స్థానిక సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహించాలన్నారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ప్రతి పార్టీ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాలు, సెమినార్లు, నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, బాసిర సంపత్ రావు, వడ్లూరి కిషోర్, బైరం సమ్మయ్య, రాచపల్లి తిరుపతి, గద్దం శోభన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు గ్రామంలో సిసి రోడ్డు మంజూరు



**మల్హర్ మార్చి 20 (నినాదం):** కొయ్యూరు గ్రామం ఒకటవ వార్డ్‌లో రూ. 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్ మంజూరు చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధి పనులకు సహకరించిన మన ప్రియతమ నాయకులు మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, దుద్దిల్ల శ్రీను బాబు,కి ఒకటవ వార్డ్ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సీసీ రోడ్ మరమ్మతుల కార్యక్రమంలో సర్పంచ్, కొండ రాజమ్మ ,ఉపసర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు లాకావత్ సవేందర్, కొండయ్య, పీక రమేష్, శేషి, మహేందర్ రెడ్డి, బాపురెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ రహదారి నిర్మాణంతో గ్రామంలో రాకపోకలు సులభతరం అవుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.


## పేలిన డ్రోన్ బ్యాటరీ.. భయాందోళనకు గురైన ప్రజలు



**గుండాల, మార్చి 20 (నినాదం):** గుండాల మండలం కొమ్ముగూడెం గ్రామంలో వాగబోయిన నరసింహారావు ఇంట్లో పేలిన డ్రోన్ బ్యాటరీ వివరాల్లోకెళ్తే నరసింహారావు అనే రైతు, ఎస్ ఎ జి, అనే కంపెనీ డ్రోన్ ని అప్పు చేసి ముగ్గురు రైతులు 4,00000 రూ. కొనుగోలు చేయడం జరిగింది, డ్రోన్ ప్రాబ్లం ఉండటం వలన డ్రోన్ నుంచి బ్యాటరీ వేరు చేసి ఉదయం వరంగల్ తీసుకుని వెళ్దామని ఉన్న క్రమంలో ఉదయం 8:30 గంటల సమయంలో డ్రోన్ నుంచి అకస్మాత్తుగా మంటలు వచ్చి పెద్ద శబ్దంతో ఒక్కసారి ప్రజలు ఉల్కి పడేలా పేలడం దాని పక్కనే ఉన్న డ్రోన్ చార్జర్ కూడా మంట అంటుకొని చార్జర్ కూడా కాలిపోవడం జరిగింది ఇంటి దర్వాజా కూడా నిప్పు అంటుకోవడం జరిగింది ఉదయం కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి వెంటనే ఇంటికి అంటుకున్న మంటలను ఆర్పడం జరిగింది, ఈ ప్రమాదం వలన రైతుకు, బ్యాటరీ 60,000 వేల రూ. చార్జర్ 50,000 వేల రూ. 110000 నష్టం వాటిల్లందని ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# పండగలు సంతోషంగా జరుపుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి, మార్చి 20 (నినాదం) :** ప్రతి ఒక్కరు పండగలను ఆనందంగా,సంతోషంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం ముస్లిం సోదరులకు అందిస్తున్న 1000 రంజాన్ తోఫా కిట్లను చైర్మెన్ బృంగి రత్నమాల అనంద్ కుమార్, వైస్ చైర్మెన్ శానవాజ్ ఖాన్ లు ముస్లిం సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న తోఫా కిట్లు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ఏదో విధంగా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కల్వకుర్తి పట్టణంలో ఈద్గాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తామని తెలిపారు. పండుగలు సామరస్యానికి ప్రతీకలని సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు అందరూ కలిసిమెలిసి పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ డీఓ జనార్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,కౌన్సిలర్ లు మబ్బు రామరాజు, ఏజాస్,చిత్తరి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రమాకాంత్ రెడ్డి,మసూద్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖలీల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సోఫి,వాజీద్,అజీమ్, అయ్యాఖాన్, ముక్తాదర్,ఆరీఫ్, రెహమాన్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మేడపల్లిలో మెగా ఉచిత ఆరోగ్య శిబిరం

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామస్తులకు సమగ్ర వైద్య సేవలు





**నల్లబెల్లి,మార్చి 20 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది. నర్సంపేటప్రభుత్వ,ఆసుపత్రికి చెందిన వివిధ విభాగాల నిపుణులైన వైద్యులు శిబిరానికి హాజరై గ్రామ ప్రజలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో మొత్తం 233 మంది ఓపీగా నమోదు కాగా, అందులో 92 మందికి రక్త పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులను విశ్లేషించారు. వివిధ వ్యాధులపై పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో సమర్థవంతంగా నిర్వహించారు. నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వచ్చిన స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ శివాని (ఎంఎస్), డాక్టర్ స్వాతి (ఎండీఎస్), డాక్టర్ అక్షిత (పెడియాట్రిక్), డాక్టర్ వంశీకృష్ణ (ఆర్థోపెడిక్), డాక్టర్ శంకర్ (ఎండీ), డాక్టర్ లీల (డీఎంఓ) తదితరులు శిబిరంలో సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత అవగాహన పెంచుకుని, నిరంతరం వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరానికి గ్రామస్తులు భారీగా హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యుల సలహాలను స్వీకరించారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మండల నాయకులు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇటువంటి ఆరోగ్య శిబిరాలు గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు చేరువ కావడంలో కీలకంగా నిలుస్తాయని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 21
మార్చి 2026


## బడ్జెట్‌లో జర్నలిస్టులకు మొండి చెయ్యి : టీయూడబ్ల్యూజే

**-సంక్షేమ నిధి ఊసే లేదు, ఇళ్ల స్థలాల ప్రస్తావనే లేదు, హెల్త్ స్కీమ్ ముచ్చట అసలే లేదు**




**హైదరాబాద్, నినాదం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఈ రోజు ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టులకు మొండి చెయ్యి చూపించారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వంలో కంటే తాము అధికంగా సంక్షేమం కోసం నిధులు కేటాస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించారని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన 2026-27 బడ్జెట్ లో జర్నలిస్టుల ఊసే లేదు అని,గత ఎన్నికల మ్యానిఫెస్టోలో అదనంగా 100 కోట్లు సంక్షేమ నిధిని కేటాయిస్థాని చెప్పి ప్రస్తుత బడ్జెట్ లో కూడా చిల్లి గవ్వ కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇళ్ల స్థలాల ప్రస్తావన చేయకపోవడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల సంఘాల నాయకులు పలుమార్లు కోరినా హెల్త్ కార్డు సంబంధించిన అంశమే బడ్జెట్ ప్రసంగంలో లేక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. దీనిని బట్టి చూస్తే జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతను అందించే జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ ను ఈ ప్రభుత్వం శాశ్వతంగా రద్దు చేసిందా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఇది తెలంగాణ జర్నలిస్టులకు పూర్తిగా అన్యాయం చేసిన బడ్జెట్ గా తాము భావిస్తున్నట్లు ప్రకటించారు. ఈ బడ్జెట్ పై తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్,టి యు డబ్ల్యూ జె కోశాధికారి యోగానంద్ లు సైతం పెదవి విరిచారు.


## సుద్ద ముక్కపై నెలవంక ప్రతిమ

**కోదాడ,మార్చి 20(నినాదం):**
కోదాడకు చెందిన సూక్ష్మ కళాకారుడు వేగలం నరేష్ చారి తన ప్రతిభతో మరోసారి ఆకట్టుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సుద్ద ముక్కపై “ఈద్ ముబారక్” సందేశంతో పాటు నెలవంక ఆకృతిని అద్భుతంగా చెక్కారు. ఇప్పటికే ఆయన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించగా, ఆయన ప్రతిభకు స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## నియోజకవర్గ అధ్యక్షులుగా పాలుట్ల ప్రేమ్ కుమార్

**-నియమాంక పత్రాన్ని అందించిన దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల పరమేష్**




**మునుగోడు,మార్చి 20 (నినాదం):** మునుగోడు మండలం. కిష్టాపురం గ్రామానికి చెందిన, పాలుట్ల ప్రేమ్ కుమార్ ని మునుగోడు నియోజకవర్గ తెలంగాణ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నియమించి నియమాంక పత్రాన్ని అందించిన తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుర్రాల పరమేష్ అనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా, బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులకు ఈ ఎన్నిక కు సహకరించిన సురిగి నరసింహా గౌడు కు, తెలంగాణ దళిత సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు బోయపర్తి మల్లేష్ కు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. తెలంగాణ దళితుల సమస్యలపై సంక్షేమంపై పోరాటం చేస్తానని తెలిపారు.

## డీసీసీ అధికార ప్రతినిధిగా

# కోళ్ల వెంకటేష్ నియామకం

**-హర్షం వ్యక్తం చేసిన దళిత సంఘాల నాయకులు**



**వనపర్తి ప్రతినిధి, మార్చి 20 (నినాదం) :**
ప్రముఖ దళిత సంఘాల నాయకుడు,విద్యావంతుడు, అందరితో కలిసి మెలిసి ఉండే చురుకైన వ్యక్తి కోళ్ల వెంకటేష్‌ను వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా నియమించినందుకుదళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారంవనపర్తిలో కోళ్ల వెంకటేష్ ను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.అనంతరం దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ కోళ్ల వెంకటేష్ ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిగ దండోరా ఉద్యమంలో ఎస్సీ వర్గీకరణ పోరాటంలోదాదాపు రెండు దశాబ్దాలకు పైగా పాల్గొన్నారని చెప్పారు. వర్గీకరణ సాధించిననాయకుల్లో ఒకరిగా, ప్రజా సమస్యలపై పోరాడే నాయకునిగా ఆయనకు పేరుందన్నారు.జిల్లా కాంగ్రెస్ కమిటీలో దళిత వర్గాల నుంచి ప్రముఖ నాయకునికి స్థానంకల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నామని చెప్పారు. కోళ్ల వెంకటేష్ ను సన్మానించిన వారిలోకొప్పునూరు సర్పంచ్ చిన్న బుచ్చన్న, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బచ్చలకూర పరమేశ్వర మాదిగ, సామాజిక సేవకులు గంధం రమేష్, కాంగ్రెస్ పార్టీనాయకులు ఎంట్ల రవి యాదవ్, దళిత నాయకులు పరుమాల చిన్నయ్య మాదిగ ఉన్నారు

# వామ్మో శునకాలు.. జనం బెంబేలు

**ఒక్కరోజే ముగ్గురిపై దాడి**

**పట్టించుకోని అధికార యంత్రాంగం**



**మంచిర్యాల, మార్చి 20 (నినాదం):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో శునకాలు వీరంగం సృష్టిస్తున్నాయి. వీధుల్లో స్వైర విహారం చేస్తున్నాయి. ఎక్కడపడితే అక్కడ చికెన్, మటన్ దుకాణాల్లోని వ్యర్థాలను హోటళ్లు, టిఫిన్ సెంటర్లు మిగిలిన ఆహార పదార్థాలను పారవేస్తుండటంతో వాటిని తిని బతుకుతున్నాయి. కొన్ని చోట్ల నడుచుకుంటూ వెళ్లే వారి చేతిలోని సంచులను లాక్కునే ప్రయత్నం చేస్తున్నాయి. ఎక్కడ చూసిన పదుల సంఖ్యలో సంచరిస్తూ భయపెడుతున్నాయి. శునకాలను నియంత్రించాల్సిన యంత్రాంగం చోద్యం చూస్తుండటంతో సమస్య జటిలంగా మారుతోంది. ఉద్యోగులు పనులు ముగించుకొని ఇంటికి వెళ్లేవారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం, సాయంత్రం నడక సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. వాహనదారుల మాత్రం కష్టాలు తప్పడం లేదు. ఏదో ఒక ప్రాంతంలో వీధి కుక్కలు చెలరేగిపోతున్నాయి. జనంపై దాడి చేసి తీవ్రంగా గాయ పరుస్తున్నాయి. నియంత్రణ చర్య లపై అధికారుల ఏమాత్రం దృష్టి సారించడం లేదు. దీంతో ప్రధాన రహదారులు, వీధులు, కాలనీల్లో ఏ వీధిలో చూసినా కుక్కలు గుంపు లుగా దర్శనమిస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా పాదచారులు, వాహనాలపై దాడి చేస్తున్నాయి. దీంతో వాటిని చూసి చిన్నారులు. మహిళలు, వృద్ధులు వీధుల్లో ఒంట రిగా తిరగడానికి భయపడిపోతున్నారు. కార్పొరేషన్ లో కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరుస్తు న్నాయని అధికారులకు విన్నవిం చినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




**పలువురికి గాయాలు...**
4వ డివిజన్ లక్ష్మీ నగర్ లోని ఎన్నం సతీష్ కుమారుడు హర్షవర్ధన్ శుక్రవారం ఇంటి ముందు ఆడుకుంటున్నాడు.వీధి కుక్కలు ఒక్కసారిగా బాలుడి పై దాడి చేశాయి. తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ సిబ్బంది మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుక్కల పైన తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏరియాలో ఉన్న కుక్కలను తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు. బాబు తో పాటు ప్రగతి స్టేడియం వద్ద సది, శివాని తాత మనవరాలు ఇంటిముందు ఉండడంతో వీధి కుక్కలు దాడి చేశాయి. వారికి తీవ్ర గాయాలయ్యాయి దీంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## క్రీడాకారులు స్నేహభావంతో మెలిగి క్రీడా స్ఫూర్తిని చాటాలి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 20 (నినాదం) :**
క్రీడాకారులు స్నేహభావంతో మెలిగి క్రీడా స్ఫూర్తిని చాటాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రీడాకారుల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లెల చిన్నారెడ్డి హాజరయ్యారు. టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన మణిగిల్ల టీంకు రూ.40 వేల నగదు, షీల్డ్ బహుకరించారు. రన్నర్ ఆఫ్ గా నిలిచిన చిమనగుంటపల్లి టీంకు రూ.25 వేల నగదు, షీల్డ్ ను చిన్నారెడ్డి బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. క్రికెట్ కు ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆదరణ ఉందని, ప్రపంచ క్రికెట్ టోర్నమెంట్ లో భారత మహిళా జట్టు, భారత పురుషుల జట్టు ప్రపంచ విజేతలుగా నిలిచారని అన్నారు. భారతదేశంలో నిర్వహిస్తున్న ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ వల్ల గ్రామీణ స్థాయిలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి జాతీయస్థాయిలో ఆడే విధంగా ఐపీఎల్ టోర్నమెంట్ ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒలంపిక్స్ క్రీడలను కూడా రాష్ట్రంలో నిర్వహించాలనీ కోరుతున్నారని అన్నారు. ఒలంపిక్స్ లో భారతదేశ క్రీడాకారులు పథకాలు సాధించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ నిర్వహించి ప్రతిభ గల క్రీడాకారులను తయారు చేస్తుందని అన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్ తీసుకువచ్చి ఈ నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. చిమనగుంటపల్లి వివేకానంద యూత్ నిర్వహించే కార్యక్రమాలను తెలుసుకొని వివేకానంద యూత్ ను, టోర్నమెంట్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, జిల్లా ఏఐసీసి అధ్యక్షులు నాగార్జున, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, మండల వైస్ ఎంపీపీ సురేష్ గౌడ్, ఎత్తం పెద్ద కోటయ్య, పాండురావు, బాలచంద్రి, రఘు, సిరివాటి సురేష్, రాంజీ నాయక్, శివకుమార్, చంద్రకాంత్, భాస్కర్, లక్ష్మయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి, కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి మెడలు వంచైన హామీలు అమలు చేయిస్తాం

**-ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ**




**వనపర్తి ప్రతినిధి, మార్చి 20 (నినాదం) :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెడలు వంచైన ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు దుప్పల్లి నారాయణ అన్నారు. బిజెపి రాష్ట్ర పిలుపులో భాగంగా శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని కోరుతూ వనపర్తి పట్టణంలోని కలెక్టరేట్ ను ముట్టడించారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా దుప్పల్లి నారాయణ మాట్లాడుతూ 2023 ఎన్నికలకు ముందు పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అదనంగా రైతులకు పెట్టుబడి సాయం, రైతుబంధు స్థానంలో రైతులకు, కౌలు రైతులకు రైతు భరోసా ద్వారా రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకంలో నెలకు రూ.2500, గృహలక్ష్మి పథకంలో నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, చేయూత పథకంలో వృద్ధాప్య, వితంతు, బీడీ, చేనేత, కల్లుగీత కార్మికులకు పెన్షన్ రూ.2016 నుంచి రూ.4016, దివ్యాంగులకు రూ.4016 నుంచి రూ.6016, నిరుద్యోగులకు రూ.4016 నిరుద్యోగ భృతి, డిగ్రీ విద్యార్థులకు ఉచిత స్కూటీ, కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం హామీ ఇచ్చారని చెప్పారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, బీసీ డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ పేరిట ఢిల్లీ నుంచి నాయకులు పిలిపించి హంగామా సృష్టించి అధికారంలోకి వచ్చారని, సబ్బండ వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారని ఆయన మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా బిజెపి వెంటాడుతుందని, ప్రజలతో కలిసి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్ల పాలన కొనసాగించే హక్కు కోల్పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి, పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన, సుమిత్రమ్మ, వెంకటేశ్వర రెడ్డి, బచ్చు రాము, బోయల రాము, రాఘవేందర్ గౌడ్, బండారు కుమారస్వామి, జంగం సురేందర్, కృష్ణ గౌడ్, కంచ ఆంజనేయులు, విజయసాగర్, అరవింద్, కొమ్ము శ్రీనివాసులు గంధం ప్రవీణ్, అరవింద్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, సొంత వెంకటేష్, నాగరాజు, కావలి క్రాంతి, రమేష్, వారాల రవి, రాము నాయక్, చిన్నరాయుడు తదితరులు ఉన్నారు

## బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా ఆర్ఎన్ రమేష్




**అమరచింత మార్చి 20, (నినాదం):** వనపర్తి జిల్లా బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా ఆర్ ఎన్ రమేష్ కార్యదర్శిగా ఎస్ రాజు ఎన్నికయ్యారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని జీఎస్ భవన్ లో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో బీడీ అండ్ షిగర్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా రమేష్ జిల్లా కార్యదర్శిగా ఎస్ రాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మహిముద్ కామ్రేడ్ వేణుగోపాల్ తెలిపారు. జిల్లా కోశాధికారిగా ఏ బుచ్చన్న ఉపాధ్యక్షులుగా సుజ్ఞానం సుధాకర్ సామ్సన్ కమిటీ సభ్యులుగా మాణిక్యమ్మ ప్రేమమ్మ వెంకటన్న మొత్తం జిల్లా కమిటీని 13 మందితో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. బీడీ కార్మికుల సమస్యలైనటువంటి కూలీరేట్ల పెంపు పిఎఫ్ గ్రాటివిటీ బీడీ కార్మికుల పెన్షన్లు ఇండ్లు తదితర సమస్యలపై బీడీ కార్మికుల అభ్యున్నతి కొరకు ఈ కమిటీ పని చేస్తుందని అన్నారు. ఈనెల 25న చిన్నచింతకుంటలో బీడీ కూలి రేట్ల పెంపు కొరకు డిమాండ్ నోటీస్ ఇవ్వడం జరుగుతుందని దీనికి కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కామ్రేడ్ మహిముద్ పిలుపునిచ్చారు.

## ఈటలకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**కమలాపూర్ మార్చి 20 (నినాదం)**
మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం సమీర్పేట నివాసంలో జరిగిన జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మండలంలోని నేరెళ్ల మాదన్నపేట మాజి ఎంపీటీసీ కొండం శ్రీనివాస్. ఈటల రాజేందర్ కు జరిగిన చిల్లర నాణాలతో జరిపిన తులబారంలో పాల్గొన్నారు. అదేవిధంగా జన్మదినం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో మండలంలోని పంగిడిపల్లి గ్రామానికి చెందిన మంద ప్రశాంత్ రక్త దానం చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రత్నాకర్, పలువురు మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులప్రతిభ



**మహాదేవపూర్ మార్చి 20,(నినాదం):**
ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండలోని కాకతీయ జూలాజికల్ పార్క్ (వనవిజ్ఞాన కేంద్రంలో) నిర్వహించిన జిల్లా వ్యాసరచన పోటీల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పిచ్చుకల సంరక్షణ-మన బాధ్యత అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో సీనియర్ విభాగానికి చెందిన పాఠశాల విద్యార్థులు ఆకుల ఉల్లాసన, మారపల్లి రాజకుమార్. శివమణి.రామ్ చరణ్ లు పర్యావరణ సమతుల్యంలో పిచ్చుకల ప్రాముఖ్యతను ప్రస్తుత కాలంలో అవి అంతరించిపోవడానికి గల కారణాలను వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులు తమ వ్యాసాల్లో చక్కగా వివరించారు. ఈ సందర్భంగా సూరారం పాఠశాల విద్యార్థులను డిఎఫ్ఓ లావణ్య ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయ అడవుల దినోత్సవం పురస్కరించుకొని వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సూరారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోతుకు పురుషోత్తం రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## జోహ్రాబి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 20 (నినాదం) :**
వనపర్తి పట్టణంలోని 29 వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సయ్యద్ అతావుల్లా మాతృమూర్తి జోహ్రాబి ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు.మాజీ మంత్రి వెంట జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, ప్రేమ్ నాథ్ రెడ్డి, జోహేబ్ హుస్సేన్, సయ్యద్ జమీల్, చిట్యాల రాము, ముదస్సిర్, అలీమ్, వంశి, తోట శీను, నవాజ్. ఆరిఫ్ పాల్గొన్నారు

## బల్మూరి వెంకట్ విప్‌గా నియామకంపట్ల కాంగ్రెస్ సంబరాలు

**కమలాపూర్ మార్చి 20 (నినాదం) :**
ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరి కి శాసన మండలిలో ప్రభుత్వ విప్ గా ప్రభుత్వం నియామకం చేసినట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ లో మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారంస్థానిక బస్టాండ్ కూడలి వద్ద బాణ సంచా కాల్చి స్వీట్స్ పంచి సంబరాలుజరుపు కున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్టీకష్ట కాలంలో విద్యార్థి ఉద్యమ నేత గా పనిచేశారని తెలిపారు. హుజూరాబాద్ ఉపఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు అండగాఉన్న నాయకుడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకుడుబల్మూరి వెంకట్ అని పార్టీ అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీని చేసి ఆపైప్రభుత్వ విప్ గా నియామకం చేశారని తెలిపారు. బల్మూరి కి విప్ ఇవ్వడంయువతకు కాంగ్రెస్ పార్టీ కి పెద్ద పీట వేస్తుందని అర్థం చేసుకోవచ్చన్నారు.విద్యార్థి నాయకునిగా బల్మూరి వెంకట్ యువతకి ఆదర్శంగా నిలిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజి మండల అధ్యక్షులు చరణ్ పటేల్, దూడ శ్రీకాంత్, ఇల్లందకుంట దేవస్థానం డైరెక్టర్ రిక్కల నారాయణ రెడ్డి, దేశరాజ్ పల్లి సర్పంచ్ మిట్టపల్లి కుమారస్వామి,నాయకులు మాట్ల రవీందర్,కొండ తిరుపతి, పాక రాజు,కడారి వెంకటేష్ ,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు హనుమాన్ ప్రసాద్, బొంకూర్ కుమార్,వొళ్లాల శ్రీనివాస్,మాట్ల రాజేష్, శనిగరపు దినేష్, అంజద్, పోతిరెడ్డి ఓదెలు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 21 మార్చి 2026

## గొర్రెల మేకల విక్రయ సంతను సద్వినియోగం చేసుకోవాలి

శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల మార్చి 20 (నినాదం):** మేకలు గొర్రెలు విక్రయ సంతను ప్రజలు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని శాసనసభ్యు లు కాలే యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో గొర్రెలు, మేకల క్రయ విక్రయ సంతను శాసనసభ్యులు కాలే యాదయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సౌకర్యవంతంగా కొనుగోలు, అమ్మకాలు గొర్రెలు,మేకలు వ్యాపారులకు ఒకే చోట నిర్వహించుకునే విధంగా ఈ సంత ఏర్పాటుచేయడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రైతులు, వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బేగరి రాములు, మున్సిపల్ కౌన్సిలర్ శైలజ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి సీనియర్ నాయకుడు జనార్దన్ రెడ్డి, పడాల ప్రభాకర్, రాములు మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గంగి యాదయ్య, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ గ్రామాల ప్రజలు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పాడి పరిశ్రమతో అభివృద్ధి సాధించాలి



**పాలేరు మార్చి 20( నినాదం) :** రైతులు పాడి పరిశ్రమతో అభివృద్ధి సాధించాలని పశుసంవర్ధక శాఖ ఖమ్మం డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ రమణి సూచించారు. మండలంలోని తిరుమలాపురం పంచాయతీ లో గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ను సర్పంచ్ ప్రవీణ్ ప్రారంభించారు .ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి రైతు పశువులకు టీకాలు వేయించాలని సూచించారు పశువుల ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని సూచించారు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు రైతులు పాడి పరిశ్రమతో అభివృద్ధి సాధిస్తారని సూచించారు. పశుసంపదన కాపాడేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏడి శ్రీనివాసరావు, చెరువు మాదారం వైద్యాధికారి డాక్టర్ సాహిత్య, సర్పంచ్ కమదన ప్రవీణ్ ,గోపాల మిత్రులు ఎడవల్లి నరసింహారావు, బోయపాటి నారాయణ, నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్య నిష్ఠ ధర్మాచరణకు కురాన్ పవిత్ర గ్రంథం

సర్వ మతాలకు

ఐక్యత రంజాన్ ప్రత్యేకత

సహార్, ఇఫ్తార్, సామ్, జకాత్, తరావీహ్, ప్రత్యేకత






**మణుగూరు మార్చి20 (నినాదం):** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే ఖురాన్ గ్రంథం ఈనెల లోనే (లలైత్ అల్-శక్తి రాత్రి) అవతరించిందని ముస్లింలు విశ్వసిస్తారు. అరబిక్ (రమదాన్) ఇస్లామిక్ క్యాలెండర్ లో అత్యంత పవిత్రమైన తొమ్మిదో నెల ఈ మాసంలో ముస్లింలు నెల రోజులు పాటు తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉంటూ ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ విశ్వసినీతగా మెలుగుతారు. ఈ క్రమంలో ముస్లింలు దానధర్మాలు, ఆత్మ నిగ్రహం భక్తికి ప్రతితగా జరుపుకునే పండుగ రంజాన్. చివర్లో నెలవంక దర్శనంతో ముస్లింలు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. నెల రోజులు పాటు జరిగే ఈ రంజాన్ ఉపవాసంలో పవిత్ర గ్రంథంలో ఉన్న సత్య నిష్ఠ ధర్మాచరణకు ఖురాన్ పవిత్ర గ్రంథంలో ప్రత్యేక అధ్యయనం విశ్వసనీయతగా నమ్ముతారు ముస్లింలు. రంజాన్ మాసంలో ముస్లింలు అత్యంత విశ్వసినీతగా సర్వ మతాలకు ఐక్యతరాగం ప్రదర్శిస్తూ రంజాన్ పండుగలో ప్రత్యేకంగా సంతరించుకుంటుంది. ఇందులో ముఖ్యంగా సహార్, ఇఫ్తార్, సామ్, జకాత్, తరా వీహి, ప్రత్యేకత సంతరించుకుంటుంది. సహార్ ప్రత్యేకత తెల్లవారుజాము నుండి ముస్లింలు సూర్య అస్తమయం వరకు నిష్ఠగా ఉంటారు. ఇఫ్తార్ అంటే ఉపవాసం అత్యంత భక్తిశ్రద్ధలతో ఉంటారు. సామ్ అంటే దానధర్మాలు ఆచరించడం నిజాయితీగా ఉండటం, పాపపు పనులకు దూరంగా ఉండటం దీని పరమార్థం. జకాత్ కురాన్ పవిత్ర గ్రంథం సాక్షిగా అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థన చేయటం దీని ప్రత్యేకత. తరా వీహి అనగా ఈ మాసం మొత్తం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించడం ప్రత్యేకత సంతరించుకుంటుంది. ఈద్ ముబారక్ పేరుతో ముస్లింలు ఒకరినొకరు ప్రేమించుకోవడం కరచారం చేసుకోవడం అలింగణం చేసుకోవటం దీని ప్రత్యేకత. ముస్లింలు ఈదుల్ పితరును భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ ఉంటారు. దైవం తమకు ప్రసాదించిన దాంతోనే తృప్తి చెందుతూ ధర్మమార్గంలో జీవితం గడిపిన ఈ ప్రపంచక జీవితంలో ఎలాంటి మానసిక ఒత్తిడిలు, అశాంతి లేని చక్కని సుఖ సంతోషాలతో ప్రశాంత జీవితం గడుపుతారు. తద్వారా ముస్లింలకు పరలోకంలో కూడా అత్యుత్తమైన సాఫల్య జీవితం వారికి ప్రాప్తమవుతుంది. రంజాన్ మాసంలో అన్ని నెలల కంటే ఉత్తమమైనది ఈనెలలో ఖురాన్ అవతరించిందని నమ్ముతారు. దీని ద్వారా స్వర్గ ద్వారాలు తెరవబడతాయి నరక ద్వారాలు మూయ బడతాయి, సైతాను దురాక్రమాలను కట్టివేయబడతాయి. ఈ సమయంలో పుణ్యాలు 10 నుండి 700 రెట్లు అధికంగా గుణించబడతాయని ఖురాన్ ద్వారా తెలుస్తుంది. వెయ్యి నెలలు కంటే ఉత్తమమైన రాత్రి లలైతు ల్ ఖాదర్ అనే పాఠ్యాంశం నుంచి ఖురాన్ బోధిస్తుంది. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ పేదలు పడే ఆకలి బాధలు తెలుసుకోవడమే రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల ఉద్దేశం. అంతేగాని ఆకలి బాధలతో మనిషి జీవించాలనేది ఇస్లాము ఉద్దేశం కాదు. రంజాన్ నెల చాలా పవిత్రమైనదిగా భావిస్తారు ప్రారంభం రోజే కారుణ్య భరితమైనది భావిస్తారు. ఈ దశలో దైవ కార్యము విశేషంగా వర్తిస్తుంది. రెండవదిగా క్షమాపణ, మూడవది నరకాగ్ని నుండి విముక్తి కల్పిస్తుంది అని దైవ గ్రంథం ఖురాన్ ద్వారా ప్రాశస్త్యం చాలా గొప్పదని చెబుతుంది. పవిత్ర గ్రంథము అయిన ఖురాన్ అవతరించిన రోజు శుభరాత్రిగా పిలవబడతారు. రంజాన్ మాసం ఇది సమస్త మానవాళికి మార్గదర్శిక జ్యోతి. దీని ద్వారా ప్రపంచంలో మానవుడు జీవన విధానం ఎట్లా ఉండాలి, ఎటువంటి వైఖరి కలిగి ఉండాలని పవిత్ర గ్రంథం ఖురాన్ లో లెక్కించబడింది. మానవుడు ఎలా సంపాదించాలి ఎలా ఖర్చు పెట్టాలి మానవతా సంబంధాలను తెలియపరుస్తుంది. అరబిక్ భాషలో రమ్ధాన్ ఇదే రంజాన్ గా మార్పు చెందింది. రంజాన్ అంటే దహించే వేడి అని అర్థం, ఇది పాపాలను దహించి వేస్తుందని నమ్మకం. నెలరోజుల పాటు ఉపవాసంతో ఉన్న ముస్లింలు చివరి రోజు జరుపుకునే ఈద్ ఉత్తల్ పితర్ అనగా రంజాన్ పండుగను అని పిలుస్తారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**పాలేరు మార్చి 20( నినాదం) :** గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స పొందిన ,నేలకొండపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన భూక్య భిక్షాలు కు తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్ సీఎం సహాయనిధి చెక్కును అందించారు..గురువారం గ్రామం లోని బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత పరిస్థితులు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి పరిహారం మరింత పెంచాలని కోరారు బాధితులు దరఖాస్తు చేసుకున్నంత ఇవ్వడం లేదని దాని వలన బాధితులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు కావున ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నీ పెంచాల్సిన అవసరం ఉందని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**చేవెళ్ళ మర్చి 20(నినాదం) :** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల మండల పరిధి అల్లవాడ, కౌకుంట్ల గ్రామాల్లో పశువులకు గాలి కుంటు (ఎఫ్ ఏం డి) వ్యాధి నివారణ టీకాలు వేశారు.. ఆలూర్, పల్గుట్ట పశువైద్యాధికారులు డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. పశువులను ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడేందుకు ప్రతి ఆరు నెలలకు ఒక సారి టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.

## ముస్లిం సోదరులకు 'ఈద్ కా తోఫా' పంపిణీ



**హుజూరాబాద్, మార్చి20 (నినాదం):** సైదాపూర్ మండలం జాగిరిపల్లి గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 'ఈద్ కా తోఫా' కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అర్హులైన ముస్లిం సోదరులకు ప్రభుత్వ కానుకలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. జాగిరిపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ప్రజలకు సౌకర్యవంతంగా చేరుకునేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈద్ కా తోఫా పథకం ముస్లిం సోదరులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రాజు, కాంగ్రెస్ నాయకులు కామని వీరేశం, గుడిసె భాస్కర్, తొంట ఇంద్రసేన, రవి,చంద్రారెడ్డి ,వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభవన్ నిర్మాణానికి భూమిపూజ



**చేవెళ్ల మార్చ్20 (నినాదం):** చేవెళ్ల మండల పరిధి కౌకుంట్ల గ్రామంలో శుక్రవారం మహిళాభవన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షల వ్యయంతో ఈ భవనం నిర్మించనున్నారు. సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, పంచాయతీ పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి దేవేందర్ గౌడ్ భూమిపూజ నిర్వహించారు. మహిళల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఈ ప్రభాకర్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఏర్పాట్ల పరిశీలన



**కల్వకుర్తి, మార్చి 20 (నినాదం) :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో జరిగే శ్రీరామనవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను ఉత్సవా కమిటీ సభ్యులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే భక్తుల ఆధ్వర్యంలో శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు.అలానే ఈనెల 27న శ్రీసీతారాముల కళ్యాణం, 31 న ద్వాజారోహనం హోమాలు ప్రారంభం. ఏప్రిల్ ఒకటిన శివ పార్వతుల కళ్యాణం. 02 న తమల పత్ర పూజ హనుమాన్ జయంతి శోభయాత్ర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో పట్టణ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో దేవస్థాన భక్త బృందం సభ్యులు చింతల వెంకట్ రెడ్డి. మాజీ మునిసిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం. ౹ఖిఎం మాజీ ఛైర్మెన్ జనార్దన్ రెడ్డి.వర్కాలా భాస్కర్ రెడ్డి. దాచపల్లి రమేష్. రాం చందర్ సింగ్.చెన్నారం వెంకటయ్య. వెంకటేష్ చారి.కుంభం కృష్ణయ్య. దేమర్ల సత్యం. దేమర్ల మధు. మహేష్.రాదాకృష్ణ సింగ్. వనం గోవిందు.బొట్టు రాజు. వంశీ కృష్ణ.భగవత్ గీతా పారాయణం బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రతకు ప్రతిక "రంజాన్"

### సిల్వర్ డెల్ స్కూల్లో ఘనంగా ఇఫ్తార్ వేడుకలు.



**చేవెళ్ళ మర్చి 20(నినాదం ):** చేవెళ్లలోని సిల్వర్ డేల్ ఇంటర్నేషనల్ పాఠశాలలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పవిత్ర రంజాన్ మాస ప్రత్యేకతల్ని విద్యార్థులు ఉపన్యాసాల ద్వారా తెలియజేశారు. ఆద్యంతం కన్నుల పండుగగా జరిగిన ఈ వేడుకలలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు గ్రీటింగ్ కార్డ్స్ ద్వారా తెలియజేశారు. పాఠశాల ఓపెన్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మోహన్ చారి గారు మాట్లాడుతూ ప్రేమ త్యాగం సహనం కి ప్రతీక అయినా ఈ రంజాన్ పండుగ విద్యార్థులలో మతసామరస్యాన్ని పెంపొందిస్తుందని తెలియజేశారు. ప్రిన్సిపల్ సునీత రెడ్డి సిల్వర్ డెల్ స్కూల్లో రంజాన్ వేడుకలు విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాల తరఫున రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు సాంప్రదాయ వేషధారణలో ముస్తాబయ్యా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకలలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల మేనేజ్మెంట్ పాల్గొన్నారు.

## డయాలసిస్ పేషెంట్లకు మెరుగైన సౌకర్యాలు కల్పించండి

### బీజేపీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి



**చేవెళ్ల మార్చి 20 (నినాదం ):** డయాలసిస్ పేషెంట్లకు (రోగులకు) మెరుగైన సౌకర్యాలను కల్పించాలని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి కోరారు. అనంతరం ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం కొనసాగుతున్న డయాలసిస్ కేంద్రాన్ని పక్కనే ఉన్న పాలియేటివ్ కేంద్రంలోకి మార్చాలని ఇప్పటికే కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. అధికారుల ఆమోదం వచ్చిన వెంటనే కేంద్రాన్ని పక్క భవనానికి మార్చే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అంతవరకు రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అనంతరెడ్డి వైద్యులను కోరారు. భాజపా నాయకులు మధుకర్ రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, జయసింహ, అనిల్, బండారి చందు, పీసరి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జనహృదయ నేత ఈటెలకు ఘనంగా జన్మదిన వేడుకలు




**జమ్మికుంట, మార్చి 21 (నినాదం) :** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ నాయకుడు మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలో ఆయన అభిమానులు బిజెపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని 29వ వార్డులో గల భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి న స్థానిక బిజెపి నాయకులు. అనంతరం పాత కూరగాయల మార్కెట్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, నిస్వార్థ రాజకీయ సేవకుడు అన్నా అంటే నేను ఉన్నాను అంటూ పలికే మంచి మనసున్న బీసీ బిడ్డ ఈటల రాజేందర్ పుట్టినరోజు పండుగను మేము నిర్వహించడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. కష్టం వస్తే అండగా నిలబడి కన్నీళ్లు వస్తే తుడిచే ఏకైక వ్యక్తి ఈటల రాజేందర్ అని వారు అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గం లో అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం ఈటలకే సాధ్యమైందని ఆ తర్వాత వచ్చిన ఏ నాయకుడు కూడా అభివృద్ధి విషయంలో ముందడుగు వేయలేదని వారు అభిప్రాయపడ్డారు. ఈటెల లాంటి నాయకుడిని గెలిపించుకోకపోవడం మా దురదృష్టమని రాబోయే రోజుల్లో ఆయన సేవలను తప్పకుండా ఇక్కడ వినియోగించుకుంటామని ఆయన గెలిచే వరకు మేము పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండికోట సమ్మయ్య కొండపర్తి ప్రవీణ్ గట్టు రాకేష్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ 1 కోటిగౌడ్ శంకర్ అయిత రాఘవేంద్ర బిక్షపతి ముఖేష్ నాగరాజు పుల్లూరి ప్రశాంత్ గుర్రం శ్రీధర్ మల్లికార్జున్ సతీష్ శ్యామ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్‌తో వేగవంతమైన పోలీస్ సేవలు

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

### ఘటనాస్థలానికే వెళ్లి ఎస్సై కిరణ్ కుమార్ కేసు నమోదు






**మెట్‌పల్లి, మార్చి 20: నినాదం :** ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ అమలు చేస్తున్న "ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్" విధానం ఫలితాలు ఇస్తోంది. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్, రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు ఈ విధానం అమలులో ఉంది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం 04:00 గంటల సమయంలో మెట్‌పల్లి ఇన్‌గేట్ న్యూ బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే--- పట్టణంలో 6 వ వార్డు శాంతినగర్‌కు చెందిన పనటి దుర్గయ్య (65) బస్టాండ్ వద్ద ఉన్న సమయంలో, నంబర్ గల ఆర్టీసీ బస్సు డ్రైవర్ మరిపల్లి నారగౌడ్ అజాగ్రత్తగా, అతివేగంగా నడపడంతో దుర్గయ్యను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుర్గయ్యను వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, డ్యూటీ డాక్టర్ పరిశీలించి సాయంత్రం 04:20 గంటలకు మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని, మృతుడి భార్య పనటి విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడికక్కడే ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ విధానం ద్వారా బాధితులకు త్వరిత న్యాయం అందించడంలో పోలీసుల కట్టుబాటును ప్రతిబింబిస్తోంది. మృతుడి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా పోలీసులు పటిష్టంగా విచారణ కొనసాగిస్తున్నారు.

## తెలంగాణ బడ్జెట్‌పై బీఆర్ఎస్ తీవ్ర అసంతృప్తి

### హామీల అమలుపై స్పష్టతలేమి, సంక్షేమం, ఉపాధి రంగాలకు నిర్లక్ష్యం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు



**కరీంనగర్, మార్చి 20(నినాదం ) :** కరీంనగర్ జిల్లా తరఫున భారత్ రాష్ట్ర సమితి తెలంగాణ బడ్జెట్‌పై తీవ్ర నిరాశ వ్యక్తం చేసింది. ఈ బడ్జెట్ రాష్ట్ర సంక్షేమానికి అనుకూలంగా లేకుండా, ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని పేర్కొంది.ఆరు హామీల అమలుపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హమని విమర్శించింది. మహిళలకు హామీ ఇచ్చిన తులం బంగారం, స్కూటీ పథకాలకు నిధుల కేటాయింపు లేకపోవడాన్ని ప్రశ్నించింది. అలాగే ఉద్యోగాల క్యాలెండర్‌పై ప్రస్తావన లేకపోవడం యువతను నిరాశకు గురిచేస్తుందని తెలిపింది.రైతుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడమే కాకుండా, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త ప్రాజెక్టులపై దృష్టి సారించలేదని పేర్కొంది. విద్యా వ్యవస్థ బలోపేతానికి కూడా స్పష్టమైన ప్రణాళిక కనిపించడంలేదని విమర్శించింది.ఈ బడ్జెట్ కేవలం కాగితాలకే పరిమితమై, ప్రజలకు ఆచరణలో ఉపయోగం లేకుండా ఉందని, రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లు అనిపిస్తోందని ఒక ప్రకటన లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

శనివారం, తెలంగాణ
21 మార్చి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన అన్నం సేవ




**ఖమ్మం, మార్చి 20(నినాదం ):** అనాధోత్సవానికి అన్నం సేవా సంస్థ నిరాహాకులు అంత్యక్రియలు నిర్వహించారు. శుక్రవారం చింతకాని మండలంలోని గాంధీనగర్ కాలనీలో మాదాసు చంద్రకళ 40 సంవత్సరాల వయసు గత కొంతకాలంగా దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ నిన్న మృతి చెందగా మృతురాలి కుటుంబ సభ్యుల కొరకు గ్రామపంచాయతీ సర్పంచ్ కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినా కానీ ఎవరూ రానందున మృతదేహం అంత్యక్రియల కొరకు సర్పంచి ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన అన్నం ఫౌండేషన్ ఘటనా స్థలం వద్దకు చేరుకొని సర్పంచి గ్రామస్తుల సమక్షంలో మృతదేహాన్ని అన్నం ఫౌండేషన్ కి తరలించి డెడ్ బాడీ ఫ్రీజర్‌లో భద్రపరిచి ఈరోజు మృతదేహానికి తెల్ల వస్త్రములు చుట్టి పూలు పూల దండలు మేళ తాళాలతో బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేసిన అన్నం ఫౌండేషన్ ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రధాన రంగాలకు మొండి చేయి

• సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ఖమ్మం, మార్చి 20(నినాదం ):** రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రధాన రంగాలకు మొండి చేయి చూపారని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంతగా దృష్టి సారించలేదని ఆయన తెలిపారు. విద్య, వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రతి యేటా కనీస పెరుగుదల -నమోదు కావాలని పెరిగిన ఖర్చుల నేపథ్యంలో ఇలా జరగాల్సి ఉన్నా అది జరగ లేదని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి - సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు జరిగే పరిస్థితి కనిపించడం లేదని సురేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఈ బడ్జెట్ తర్వాత ఖచ్చితంగా పింఛన్లు పెరుగుతాయని ప్రజలు ఆశించారని కానీ కేటాయింపులు చూస్తే పింఛన్ పెంపుదల లేదన్నారు. ఆర్టీసి, కాంట్రాక్ట్ కార్మికులు, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల తదితర విషయాల్లో ఈ బడ్జెట్లో సరైన రీతిలో కేటాయింపులు లేవన్నారు. అంకెలు గొప్పగా చెప్పినా, పది శాతం పెరిగిందని చెప్పినా నమ్మశక్యంగా లేదన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం నాలుగు లక్షలు పైబడి చూపించారని కానీ అది వాస్తవానికి విరుద్ధంగా ఉందని సురేష్ తెలిపారు.

## రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**చేగుంట, మార్చి 20 (నినాదం):** చేగుంట మండలంలో 28-02-2026 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ బుక్కులు వచ్చిన రైతులు, రైతు భరోసా, కొరకు, దరఖాస్తు, చేసుకోవాలని, మండల వ్యవసాయ అధికారి తెలిపారు. రైతు భరోసా దరఖాస్తు, చేసుకోవడానికి చివరి, తేదీ 25-03-2026. దరఖాస్తు చేసుకోవడానికి పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు, జిరాక్స్,బ్యాంకు అకౌంటు, దరఖాస్తు ఫారంతో జతపరిచి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి కి, ఇవ్వవలసినదిగా తెలపడం జరిగింది.

## నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ లింగమూర్తి



**హుస్నాబాద్, మార్చి 20(నినాదం):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన ఆయిల్ ఫామ్ కర్మాగారం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి శుక్రవారం ఈ ఫ్యాక్టరీని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ నెల 22వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భారీ పరిశ్రమను ప్రారంభించనున్న తరుణంలో, ఫ్యాక్టరీ లోపల జరుగుతున్న చివరి దశ పనులను మరియు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన సభా ప్రాంగణాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేడం లింగమూర్తి మాట్లాడుతూ, నర్మెటలో ఈ పరిశ్రమ ఏర్పాటు కావడం ఈ ప్రాంత రైతుల పాలిట వరమని అభివర్ణించారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం లభిస్తుందని, వరి మరియు ఇతర సంప్రదాయ పంటల కంటే ఇది ఎంతో లాభదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ పంట సాగు వల్ల రైతులకు మార్కెటింగ్ సమస్యలు ఉండవని, పండించిన గెలలను నేరుగా ఈ కర్మాగారానికే తరలించి మద్దతు ధర పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ముఖ్యంగా ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ సాగులో పెట్టుబడి మరియు కూలీల ఖర్చు తక్కువగా ఉంటుందని, చీడపీడల భయం కూడా ఉండదని రైతులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను ఉపయోగించుకుని రైతులు అధిక లాభాలు గడించవచ్చని, ఫ్యాక్టరీ అందుబాటులోకి రావడం వల్ల రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు. ఈ నెల 22న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఈ ప్రాంత రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కేడం లింగమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ నుండి ఎలక్ట్రిక్ వాహనాలు



**భీమదేవరపల్లి, మార్చి 20 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2025--26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) పథకం కింద దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద ఈవీ టూ వీలర్స్ మరియు ఈవీ ఫోర్ వీలర్స్ పొందేందుకు అర్హులైన ఎస్సీ లబ్ధిదారులు టీజీ ఓబీఎంఎంఎస్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తుల సమర్పణకు ఈ నెల 24 చివరి తేదీగా నిర్ణయించబడినందున, మండలంలోని అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ దరఖాస్తుల ప్రతులను ఎస్సీ కార్పొరేషన్, హనుమకొండ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవడానికి ప్రభుత్వం సహకరిస్తోందని, అర్హులైన వారు ముందుకు రావాలని అధికారులు కోరారు.

# లిటిల్ ఫ్లవర్ స్కూల్లో లీవ్ మొబైల్.. లివ్ నోబైల్




**మిర్యాలగూడ మార్చి 20 (నినాదం ) :** మిర్యాలగూడ పట్టణం లోని హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో శుక్రవారం లీవ్ మొబైల్, లివ్ నోబైల్ అనే ఒక వినూత్నమైనకార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం పిల్లల్లో మొబైల్ వాడకం ఎక్కువగా ఉండటం వలన, వీడియో గేమ్స్ చూడటం తో చదువు పట్ల శ్రద్ధ తగ్గి, ఇతర విషయాల పట్ల ఆసక్తి పెంచుకుంటున్న తరుణంలో పిల్లల్లో మొబైల్ వాడకం తగ్గించి, వాళ్ళను చదువు వైపు మళ్ళించే ఉద్దేశ్యం తో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె కె జయరాజన్ తెలిపారు. గత కొన్ని నెలల నుండి నర్సరీ నుండి 9వ తరగతి పిల్లలకు మొబైల్ చూడకుండా ఉండే వారిని గుర్తించి, తల్లి దండ్రుల సహకారం తో వారికి మార్కులు ఇచ్చి, ఎవరైతే మొబైల్ ను ఎక్కువగా చూడటం లేదో వారికి ఈ రోజు స్కూలు లో నోబైల్ బ్యాడ్జెస్ ను బహుకరించారు. నల్గొండ జిల్లాలోనే లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థిని ప్రస్తుతం ఈ. పి. ఎఫ్. ఎన్ఫోర్స్మ మెంట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న కుమారి అలుగుబెల్లి అనూషా రెడ్డి హాజరైనారు. ఇలాంటి నూతన కార్యక్రమం వలన పిల్లల్లో మొబైల్ వల్ల ఉత్పన్నమయ్యే ఉప ద్రవాల పట్ల మంచి అవగాహన ఏర్పడి, దానికి దూరంగా ఉంటూ పిల్లలు చదువు పట్ల, విజ్ఞానాన్ని పెంచుకునే దిశలోతమ అమూల్యమైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటారన్నారు. మిర్యాలగూడ మండల విద్యాధికారి ధర్మా నాయక్ ఇలాంటి కార్యక్రమం పాఠ్యాంశం లో భాగంగా నిర్వహించడం దాని ద్వారా పిల్లల్లో మొబైల్ పట్ల ఆసక్తిని తగ్గించి, చదువు పట్ల, భవిష్యత్తు పట్ల మంచి అవగాహన కల్పించటంఅభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల డైరెక్టర్ జిన్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్, ఇంచార్జ్ లు రాధికా, ప్రసాద్ ఇంగ్లీష్ టీచర్ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## మైనార్టీ సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కృషి

• ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ మార్చి 20 (నినాదం )** మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సోదరులు, కుటుంబ సభ్యులు అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు జావిద్, ఎండి హమీదుద్దీన్ (మొయిజ్), ఫారూఖ్,సలీం, నాయకులు అయుబ్, అబ్దుల్లా, ఇమ్రాన్, అజహార్, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కోదాడ, మార్చి 20( నినాదం):** కోదాడ టౌన్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షుడిగా రెవ. పోయిలపంగు సైమన్, గౌరవ అధ్యక్షుడిగా రెవ. జోసఫ్ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కర్ల ప్రభుదాసు, వైస్ ప్రెసిడెంట్‌గా గుండు దానియేలు ఎన్నికయ్యారు. సెక్రటరీగా గంధం ఆమోస్, జనరల్ సెక్రటరీగా ఈ. అబ్రహం, ట్రెజరర్‌గా బి. జెర్మియా బాధ్యతలు చేపట్టనున్నారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా జాన్ పాల్, విక్టర్ కుమార్, రాజేందర్, భాగ్యనాథ్, సతీష్ ఎంపికయ్యారు. ఎన్నికలను రెవ. డా. శ్రావణ్ కుమార్ పర్యవేక్షించారు. కొత్త కమిటీ సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన విడిభాగాల వేలం

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్



**నల్లగొండ ప్రతినిధి మార్చి 20( నినాదం ):** జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన, ఉపయోగించకుండా కాలం చెల్లిన పోలీస్ వాహనాల పాత టైర్లు, బ్యాటరీలు, ఆయిల్ డ్రమ్స్ మరియు ఇతర ఇనుప విడి భాగాలపై వేలం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ వేలం మార్చి 25 ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించబడుతుంది. వేలంలో పోలీస్ వాహనాలకు సంబంధించిన వివిధ రకాల పాత టైర్లు, ఆయిల్, పాత బ్యాటరీలు, స్పేర్ పార్ట్స్ తదితర వస్తువులు అందుబాటులో ఉంటాయి. వేలంలో పాల్గొనదలచిన వారు పేర్కొన్న తేదీన ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయానికి హాజరై వేలంలో పాల్గొనగలరు. పూర్తి వివరాల కోసం:మోటర్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ సూరపు నాయుడు గారిని సంప్రదించవచ్చు. ఫోన్ నంబర్: 8712670170.

## రంజాన్ ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి: చైర్‌పర్సన్



**కోదాడ,మార్చి 20(నినాదం):** రంజాన్ సందర్భంగా కోదాడ పట్టణంలోని సాలర్జంగ్‌పేట ఈద్గా వద్ద ప్రార్థనలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ కుసుమ వెంకట్ రత్నం బాబు శుక్రవారం తెలిపారు. టెంట్లు, తాగునీరు, కూర్చునే సౌకర్యాలు కల్పించి, పరిసరాలను శుభ్రం చేయాలని అధికారులకు ఆదేశించారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా ఈద్ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మల్లీశ్వరి, కమిషనర్ రమాదేవి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని బాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి భూమి విరాళం..

### దాతలకు గ్రామ ప్రజల కృతజ్ఞతలు



**చేవెళ్ళ మార్చి 20 (నినాదం):** చేవెళ్ల మున్సిపల్ పరిధి మల్కాపూర్ వార్డులోని హనుమాన్ దేవాలయం సమీపంలో ఉన్న స్థలాన్ని భక్తి భావంతో కొంతమంది దాతలు దేవాలయానికి విరాళంగా అందజేశారు. బక్కారెడ్డి మాణిక్య రెడ్డి 100 గజాలు, శేరిపాల నర్సింహారెడ్డి 30 గజాలు, శేరి అడవి రెడ్డి నరసింహారెడ్డి 30 గజాలు, శేరి ఎడ్డి సత్తి రెడ్డి 30 గజాలు చొప్పున మొత్తం 190 గజాల భూమిని సమర్పించారు. ఈ ఉదార చర్యతో దేవాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్కాపూర్ గ్రామ ప్రజల తరపున హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చేవెళ్లలో ఒక్కసారిగా భారీ శబ్దం...

### ప్రజల్లో కలకలం.



**చేవెళ్ల మార్చి 20(నినాదం):** చేవెళ్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. నిమిషాల ముందు అకస్మాత్తుగా గట్టిగా శబ్దం రావడంతో ప్రజలు ఇళ్ల బయటకు పరుగులు తీశారు. క్షణాల పాటు భూమి స్వల్పంగా కంపించినట్టుగా అనిపించిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో ఏం జరిగిందో అర్థం కాక ప్రజల్లో ఆందోళన నెలకొంది. కొందరు ఇది భూకంపం అయి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు.

## వంగర ఆసుపత్రిలో మెగా హెల్త్ క్యాంప్







**భీమదేవరపల్లి, మార్చి 20 (నినాదం):** ప్రజాపాలన--ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా భీమదేవరపల్లి మండలం వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సృజన రమేష్, ఉప సర్పంచ్ రమేష్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్‌వో) సంయుక్తంగా ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరంలో ఎంజీఎం, సీకేఎం ఆసుపత్రుల నుండి వచ్చిన నిపుణులైన వైద్యులు పాల్గొని సేవలు అందించారు. జనరల్ ఫిజీషియన్, పిల్లల వైద్యుడు (పెడియాట్రిషన్), ఎముకల నిపుణుడు (ఆర్థోపెడిషియన్), స్త్రీరోగ నిపుణురాలు (గైనకాలజిస్ట్)ల ద్వారా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 147 మంది ప్రజలు ఈ క్యాంప్ ద్వారా వైద్య సేవలను పొందగా, అందులో 28 మందిని మెరుగైన చికిత్స కోసం ఉన్నత కేంద్రాలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో డా. రహ్మాన్, డా. రుబీనా, డా. దినేశ్, నర్సింగ్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువయ్యాయని అధికారులు తెలిపారు.

## పేద ముస్లింలకు అండగా మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ

### సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలి

### అహ్మద్ మౌలానా నాద్వి



**కోదాడ,మార్చి 20(నినాదం):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిరుపేద ముస్లిం కుటుంబాలకు మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ చేయూతనిచ్చింది. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ నేహా నాజ్, సొసైటీ అధ్యక్షులు అహ్మద్ మౌలానా నాద్వి కలిసి 100 మందికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పేదలందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సొసైటీ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. అహ్మద్ మౌలానా నాద్వి మాట్లాడుతూ ప్రతి ఏటా తమ సొసైటీ తరపున సామాజిక బాధ్యతగా ఈ సాయం అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులోనూ తమ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగ్దాద్ పాల్గొన్నారు.

